# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

గురువారం / 01.02.2024


# నిర్మలాసీతారామన్ బడ్జెట్ కీలక అంశాలు

**తెలంగాణవీణ,జాతీయం :** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది చివరి బడ్జెట్ కావడంతో పెద్దగా ఊరటనిచ్చే అంశాలు ప్రకటించలేదు. సార్వత్రికి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పూర్తి స్థాయిలో బడ్జెట్ రానుంది. అయితే బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలాసీతారామన్ ప్రసంగంలో కీలక అంశాలు ఈ విధంగా ఉన్నాయి.




* పరిశోధన, సృజనాత్మకకు లక్ష కోట్ల నిధి ఏర్పాటు చేస్తాం..
* మూడు రైల్వే కారిడార్లను అభివృద్ధి చేస్తాం
* 40వేల నార్మల్ బోగీలను వందేభారత్ ప్రమాణాలకు పెంచుతాం
* యువతకు ముద్ర యోజన ద్వారా రూ.25 లక్షల కోట్ల రుణాలిచ్చాం..
* 30 కోట్ల మంది మహిళలకు ముద్ర రుణాలు అందించాం
* లక్ష కోట్లతో ప్రైవేట్ సెక్టార్‌కి కార్పస్ ఫండ్
* టూరిస్ట్ హబ్‌గా లక్షద్వీప్
* 517 ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు
* 3 మేజర్ రైల్వే కారిడార్లు నిర్మాణం చేస్తున్నాం
* వచ్చే 5 ఏళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం
* 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
* ఈ 10 ఏళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మందికి విముక్తి
* దేశంలో మరిన్ని మెడికల్ కాలేజీల కోసం కమిటీ ఏర్పాటు
* రూఫ్‌టాప్ సోలార్ పాలసీతో కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్
* 80 కోట్ల మందికి ఫ్రీరేషన్‌తో ఆహార సమస్య తీర్చాం
* మధ్యతరగతి కోసం ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం
* వచ్చే 5 ఏళ్లలో 2 కోట్ల ఇళ్లనిర్మాణం లక్ష్యం
* ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగింది
* GDP అంటే గవర్నెన్స్, డెవలప్‌మెంట్, పర్‌ఫార్మెన్స్
* మహిళలకు 30 కోట్ల ముద్రా రుణాలు ఇచ్చాం
* 10 ఏళ్లలో 7 ఐఐటీలు, 16 ట్రిపుల్ ఐటీలు, 7 ఐఐఎంలు
* 15 ఎయిమ్స్‌లు, 390 యూనివర్సిటీలు ఏర్పాటు చేశాం
* స్టార్టప్ ఇండియా, స్టార్టప్ క్రెడిట్ గ్యారంటీతో యువతకు ఉద్యోగాలు
* 10 ఏళ్లలో ఉన్నత విద్య చదివే అమ్మాయిలు 28 శాతం పెరిగారు
* 11.8 కోట్ల మంది అన్నదాతలకు ఆర్థిక సాయం
* 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం
* జన్‌ధన్ ఖాతాలతో పేదలకు రూ.34 లక్షల కోట్లు అందించాం
* స్వయం సహాయక బృందాల్లో కోటి మంది మహిళలు లక్షాధికారులు అయ్యారు
* లక్ పతీ దీదీ టార్గెట్‌ను రెండు కోట్ల నుంచి మూడు కోట్లకు పెంపు
* 5 సమీకృత ఆక్వా పార్కులు ఏర్పాటు చేస్తాం
* నానో యూరియా తర్వాత పంటలకు నానో DAP కింద ఎరువులు అందిస్తాం
* అంగన్‌వాడీ కార్మికులు, హెల్పర్లకు ఆయుష్మాన్ భారత్ కవరేజ్

# ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్



## * ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం
### * గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన కేసీఆర్
### * స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో ప్రమాణం

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు కేసీఆర్. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణం చేశారు. తుంటి ఎముకకు శస్త్రచికిత్స కారణంగా అందరితో పాటు ప్రమాణస్వీకారం చేయలేకపోయిన కేసీఆర్ ఇవాళ ప్రమాణం చేశారు.కేసీఆర్ రాక సందర్భంగా అసెంబ్లీలో సందడి నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అసెంబ్లీకి తరలివచ్చారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరుకాకపోవడం చర్చకు దారితీసింది. ప్రమాణస్వీకార అనంతరం అసెంబ్లీ లాంజ్‌లో దివంగత మాజీ ప్రధాని పి.వి నరసింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు కేసీఆర్. తన క్షేమ సమాచారం అడిగిన అందర్నీ పేరుపేరునా పలకరించారు గులాబీ బాస్.

# మగాళ్లకూ మంచి రోజులొచ్చాయ్..!

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఆరు గ్యారెంటీల ఫైల్ మీదనే సంతకం చేసింది. ఆ వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించింది. డిసెంబర్ 9 నుంచి ఈ పథకం ప్రారంభమైంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తోన్న ఉచిత ప్రయాణం పథకం కింద తెలంగాణలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఫ్రీగా ప్రయాణించొచ్చు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో జీరో టికెట్‌తో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు.ఈపథకానికి రాష్ట్రవ్యా ప్తంగా పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. గతంలో రోజూ ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులు 12-14 లక్షలు ఉండగా.. ఇప్పుడు వారి సంఖ్య 30 లక్షలు దాటుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లలోనూ మహిళా ప్రయాణికులే కూర్చుంటున్నారు. దాంతో చాలా మంది మగవారు.. తమ కోసం ప్రత్యేక బస్సులు నడపాలని.. లేదంటే అదనపు సర్వీసులైనా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు పలువురు.. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ, మగవారికి సీట్లు లేకపోవడం వంటి ఘటనలను వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. తమ గోడు పట్టించుకోవాలని ఆర్టీసీ అధికారులను రిక్వెస్ట్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకోనుం దని,వార్తలు వస్తున్నాయి. బస్సుల్లో రద్దీని దృష్టిలో పెట్టుకుని.. అవసరమైన రూట్లు, సమయాల్లో



పురుషుల కోసం ప్రత్యేక బస్సులు నడిపే విషయంపై ఆర్టీసీ ఆలోచన చేస్తోన్నట్లు తెలుస్తుంది.పురుషులుకు ప్రత్యేకంగా సీట్ల కేటాయింపుపైనా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఉచిత ప్రయాణం వల్ల విద్యార్థులు సైతం ఇబ్బంది పడుతు న్నారు. ఈ క్రమంలో వారి కోసం కొన్ని మార్గాల్లో మరిన్ని సర్వీసులు నడిపే విషయంపై ఉన్నతాధి కారులు చర్చిస్తున్నారట.అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సీట్లలో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిసింది. సమయాల వారీగా రద్దీపై సమగ్ర సమాచారం వచ్చాక పురుషులకు, విద్యార్థులకు స్పెషల్ బస్సులు నడపడంపై ఉన్నతాధి కారులు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# హైదరాబాద్‌వాసులకు మెట్రో బంపర్ ఆఫర్..



**తెలంగాణవీణ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో యాజమాన్యం గుడ్‌న్యూస్ వినిపించింది. ఇప్పటికే పలు ఆఫర్లతో ప్రయాణికులను ఆకర్షిస్తున్న హైదరాబాద్ మెట్రో.. ఇప్పుడు మరో కొత్త ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కేబీఆర్ పార్కులో ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వారిని దృష్టిలో పెట్టుకున్న మెట్రో.. ఉదయం 6 గంటల నుంచ 8 గంటల నడుమ.. రాత్రి 8 నుంచి 12 గంటల మధ్య మెట్రో రైల్‌లో ప్రయాణించే వారికి స్మార్ట్ కార్డుపై 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. నగరంలో ఎక్కడి నుంచైనా మెట్రో రైలులో ప్రయాణించి.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో దిగే వారికి సూపర్ అవర్స్ సమయంలో ఈ రాయితీ ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రధానంగా.. కేబీఆర్ పార్కుకు వాకింగ్ కోసం వచ్చే వాళ్లు.. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హైదరాబాద్ మెట్రో అధికారులు విజ్ఞప్తి చేశారు.అయితే.. ఇప్పటికే సూపర్ అవర్స్‌లో ప్రయాణించే వారికి ఉదయం ఆరు గంటల నుంచి 8 గంటల వరకు, రాత్రి 8 గంటల నుంచి చివరి రైలులో ప్రయాణించే వాళ్లందరికీ 10 శాతం రాయితీని వర్తింపజేస్తోంది హైదరాబాద్ మెట్రో యాజమాన్యం. ఇక.. ఇప్పుడు ప్రత్యేకంగా కేబీఆర్ పార్కులా వాకింగ్ చేసే వాళ్ల కోసం కూడా ఈ ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ ఆఫర్ ద్వారా కేవలం కేబీఆర్ పార్క్ వాకర్స్‌తో పాటు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు వెళ్లే వారు కూడా ఈ ఆఫర్ ద్వారా లబ్ధి చేకూరనుంది.ఇదిలా ఉంటే.. సూపర్ సేవర్ కార్డులో.. ఆదివారంతో పాటు సెకండ్ శనివారం, ప్రభుత్వ సెలవు దినాల్లో మెట్రో ప్రయాణాన్ని కొనసాగించే వారి కోసం.. ప్రత్యేక ఆఫర్లను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. సూపర్ సేవర్ కార్డుదారులు.. రూ.59తో రీఛార్జ్ చేసుకుంటే ఆ రోజు మొత్తం ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్ని సార్లయినా ప్రయాణించొచ్చు. అయితే.. ఇందుకు షరతులు కూడా వర్తిస్తాయండోయ్.

# పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మార్నేని ఫణిందర్



**తెలంగాణవీణ, ఉప్పల్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభీషణ అవార్డులు మాజీ కేంద్రమంత్రి పద్మ విభీషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి ని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్ బుధవారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మర్నేని ఫణిందర్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో సామాజిక సేవలో రాజకీయాలలో మచ్చలేని వ్యక్తిగా అందరి ఆదరణ అభిమానులు పొందిన వ్యక్తిగా దేశ విదేశాల్లో తనకంటూ ఒక విశేష గుర్తింపు పొందడం మెగాస్టార్ డాక్టర్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మ విభూషణం అవార్డు అందించడం మన తెలుగు వారందరికీ గర్వించదగ్గ విషయం అని అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు .బీజేపీ సీనియర్ నాయకులూ శామీర్పేట్ ధర్మారెడ్డి , ఎనుముల మహేశ్ కుమార్, చంద్రమౌళి , మర్నేని రమేశ్ , వజ్జా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# చంద్రబాబు, పవన్‌కు బుద్ధావెంకన్న వేడుకోలు

**తెలంగాణవీణ,ఏపీబ్యూరో :** ఏపీలో త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎవరెవరికి టికెట్ లభిస్తుందా అనే ఉత్కంఠ అన్ని పార్టీల నేతల్లో నెలకొంది. ఇటు టీడీపీలో కూడా పలువురు నేతలు టికెట్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు..అయితే టీడీపీ - జనసేన పొత్తు నేపథ్యంలో సీట్ల పంపకాలు ఎలా ఉండబోతున్నాయనే ఉత్కంఠ కూడా నెలకొంది. అయితే విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే టికెట్ లేదా అనకాపల్లి ఎంపీ సీటును టీడీపీ నేత బుద్దా వెంకన్న ఆశిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తనకు టిక్కెట్ ఇవ్వాలంటూ టీడీపీ నేత బుద్దా వెంకన్న గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంద్రకీలాద్రి దిగువన ఉన్న కామధేను అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తనకు టిక్కెట్ వచ్చేలా చూస్తే మొక్కుబడులు చెల్లించుకుంటానంటూ అమ్మవారికి బుద్దావెంకన్న వేడుకున్నారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... "టీడీపీ కోసం నేను ఎంతో కష్టపడి పని చేస్తున్నా. నా సేవలను గుర్తించి చంద్రబాబును నాకు సీటు ఇవ్వాలని కోరుతున్నా. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే లేదా, అనకాపల్లి ఎంపీ సీటు కోరుతున్నాను. దుర్గమ్మను వేడుకుంటూ నా దరఖాస్తును ఆమె పాదాల చెంత ఉంచా. నాకు ఈ అమ్మవారు ఇలవేల్పు అయితే. నాకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు నాకు దేవుడు. వీళ్లనే నేను నమ్ముకుని ముందుకు సాగుతున్నా. జనసేన, టీడీపీ పొత్తులో ఉన్నా... నాకు సీటు ఇవ్వాలని కోరుతున్నా. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్‌కు కూడా నా విజ్ఞప్తి. వైసీపీ రౌడీలను అనేక సందర్భాల్లో ధైర్యంగా ఎదుర్కొన్నా. చంద్రబాబు ఇంటి మీదకు వస్తే దమ్ముగా నిలబడ్డా. నాడు బూతుల మంత్రిగా ఉన్న కొడాలి నాని నోరు గుడివాడ వెళ్లి మూపించా. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే... పోరాటం చేశా. టీడీపీ, జనసేన పొత్తు తరువాత చాలా మంది సీట్ల కోసం పార్టీలోకి వస్తున్నారు. మొదటి నుంచీ పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. నాకు ఈ రెండు స్థానాల నుంచి ఎక్కడో ఒకచోట ఇవ్వాలి. సీట్ల కేటాయింపులో చంద్రబాబుదే అంతిమ నిర్ణయం. ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే వారి తాట తీస్తా. నా సేవలను, ప్రాణాలకు తెగించి పని చేస్తున్న నా పని గుర్తిస్తూ సీటు ఇవ్వమంటున్నా" అంటూ బుద్దా వెంకన్న విజ్ఞప్తి చేశారు..



# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం




**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రాష్ట్రంలో సర్పంచ్‌ల పాలనకు నేటితో తెరపడనుంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా జీవో జారీ చేశారు. నేటితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండటంతో రేపటి నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఫిబ్రవరి 2 నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నేపథ్యంలో సర్పంచులు, ఉప సర్పంచుల నుంచి రికార్డులు, చెక్ బుక్కులు, డిజిటల్ సంతకాల కీలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. గురువారంతో సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున, వాటిని స్వాధీనం చేసుకోవాలని తెలిపింది. ఎవరైనా ఈ ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ప్రస్తుతం డిజిటల్ సంతకాల కీలు, పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచులు, ఉప సర్పంచుల వద్ద ఉన్నాయి. వాటిని పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోనున్నారు. ఫిబ్రవరి రెండో తేదీన విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీలను ఇస్తున్నారు. ఇప్పటి వరకు సర్పంచులు, ఉప సర్పంచులకు జాయింట్ చెక్‌పవర్ కొనసాగగా, ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల సంతకాలతో నిధులు డ్రా